

2 లో..

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 07, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ ఉండాలి

## - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో బాగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచి త్వరిత గతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



2 లో..

## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టం గా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




2 లో..

## మెరుగైన విద్యాబోధన తో పిల్లల తల్లి తండ్రుల్లో నమ్మకం పెంచాలి

**అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్.**




2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 6:**
ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, మెరుగైన విద్యా బోధనతో పిల్లల తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో బడిబాట కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహించాలని తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144


**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



3 లో..

## అంగన్వాడీ కేంద్రంలో చోరీ

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంగన్వాడి.టీచర్.యం.మంగమ్మ**



3 లో..

## నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరం : ఏసీపీ వెంకటేష్, సాంబరాజు



3 లో..

# గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టం గా నిర్వహించాలి






**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 6:** జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, శుక్రవారం జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు.

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ తెలిపారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకీలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు.

పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు.

ఈ సందర్భంగా టిజి పిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్ష ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, ఏ చిన్న పొరపాటు లేకుండా సజావుగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ ఫోన్స్, ట్యాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూ టూత్ డివైస్, వాచేస్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్స్, జ్యూవెల్లరి, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, రికార్డింగ్ పరికరాలు అనుమతి లేదని, ఫ్రిస్కింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. అభ్యర్థులు షూస్ వేసుకొని రావద్దని తెలిపారు. హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి చూసుకోవాలని అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి,వ్3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్షల నిర్వహణ కు ఖమ్మం జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, 18403 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. 13 సెక్టార్లుగా విభజించి, 13 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమం చేపట్టినట్లు, శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారులు, రూట్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు చేపట్టి, పరీక్షలు సజావుగా విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్ సిద్దిఖీ, డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ ఉండాలి

ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచి త్వరిత గతిన పూర్తి చేయాలి



ఖమ్మం, (సూర్య బ్యూరో): అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, కొనిజర్ల మండలం అమ్మపాలెం, బస్వాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ పూర్తి కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడ్వాన్స్ ఎంత అందినది, పనులు పూర్తయిన వాటి విలువ వివరాలు అడిగారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుద్దీకరణ, టాయిలెట్ బ్లాకులు, త్రాగునీటి సరఫరా పనులు పరిశీలించారు. టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. పాఠశాల ప్రవేశ ద్వారం, పాఠశాల లోపల వీధి దీపాలు అమర్చాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభంలో వచ్చే పిల్లలకు తమ పాఠశాలలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. పాఠశాలల్లో నమోదులు పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రుల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిఇఓ సోమశేఖరశర్మ, ఎంపిడివో రోజారాణి, ఎంఇఓ శ్యామ్సన్, పాఠశాల హెచ్ఎంలు వై. కోటేశ్వరరావు, సిహెచ్. వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మెరుగైన విద్యాబోధన తో పిల్లల తల్లి తండ్రుల్లో నమ్మకం పెంచాలి.

### అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్.

జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉత్తీర్ణత ఫలితాలు వస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంగమాంబ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరం: ఏసీపీ వెంకటేష్, సాంబరాజు





సూర్య ప్రతినిధి ఖమ్మం

నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని ఏసీపీ వేంకటేశ్, సాంబరాజు అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల నమోదు, దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఇందులో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని కాలేజ్ లో బ్యాచ్ ల వారిగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత, సామజిక న్యాయం కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కోరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీధర్, ఎస్సైలు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, గిరిధర్ రెడ్డి, ఖూషకుమార్ పాల్గొన్నారు

## రఘురామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ నాయకులు



ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం పార్లమెంటు స్థానానికి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎం.పి. రామసహాయం రఘురామరెడ్డిని గురువారం ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మల సురేష్, మద్ది కిషోర్ రెడ్డి, రవికుమార్, మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఖమ్మంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి రఘురామరెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు కష్ట పడిన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తాను ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసి న తరువాత సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

### రాయలను ప్రత్యేకంగా అభినందించిన సీఎం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్ లోని తన క్యాంపు కార్యాలంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించినందుకు రాయల నాగేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడ్డ ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథపైప్ లైన్ లీకేజీతో రైతుకు తీవ్ర నష్టం

**ఆరు నెలల నుండి పొలంపైపారుతన్న మంచినీరు**

**కనీసం పట్టించుకోని అధికారులు**

**తన బాధను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన రైతు.**



వైరా సూర్యమేజర్ న్యూస్:- మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యంతో మంచినీటి పైప్లైన్ లీకేజీ వల్ల ఓ రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. ఒక్కరోజు కాదు. ఏకంగా గత ఆరు నెలలుగా అధికారులకు సిబ్బందికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. దీనితో కడుపు మండిన సదరు రైతు తన పొలంపై ప్రవహిస్తున్న మిషన్ భగీరథ నీటిని పైప్లైన్ లీకేజీని తాను అనుభవిస్తున్న బాధను వివరిస్తూ ఓ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతుంది. వైరా మండలంలోని అష్ణగుర్తి గ్రామ చెరువు సమీపంలో రైతు గుత్తా రాంబాబు పొలంలో ఉన్న మిషన్ భగీరథ 700 డయా పీసీసీబీ పైప్లైన్ గత ఆరు నెలలుగా లీక్ అవుతుంది. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో ఉన్న మురికి హిల్స్ పైన ఉన్న మిషన్ భగీరథ పథకం నుండి పొద్దుటూరు అష్ణగుర్తిగ్రామాల ద్వారా ఎర్రుపాలెం మధిర బోనకల్ మండలాలకు ఈ పైప్ లైన్ ద్వారా మంచినీరు 24 గంటల సరఫరా అవుతుంది. దీంతో ప్రతిరోజు ఈ లీక్ వద్ద వేలాది లీటర్ల మంచినీరు వృధా పోతుండటంతో పాటు రైతు పొలం పూర్తిగా బురదమయం గా మారుతుంది. మండు వేసవిలో కూడా ఇక్కడ ప్రతిరోజు వేలాది లీటర్ల మంచినీరు వృధాగా పోతున్నా మిషన్ భగీరథ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ మంచినీటి లీకేజీ వల్ల మిరప పంట సుమారు 2.50 లక్షల రూపాయలను నష్టాన్ని చెవి చూశానని రైతు గుత్తా రాంబాబు వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన పొలాన్ని ఎకరం 40 వేలకు కౌలుకు ఇవ్వగా పొలం నీటితో బురదమయం కావడంతో కౌలుకు తీసుకున్న రైతు పంటను సాగు చేయలేదని వదిలేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం బురదమయంగా మారడంతో ట్రాక్టర్ తో దున్నే పరిస్థితి కూడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. తన బాధను కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని అందుకే తాను వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టానని వివరించారు. వేసవిలో చుక్కనీరు వృధాగా పోకూడదని జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను అనేకసార్లు ఆదేశించిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సదరు రైతు నష్టపోకుండా వెంటనే లీకేజీని మరమ్మత్తులు చేస్తారా లేదో వేచి చూడాల్సిందే.

## అంగన్వాడీ కేంద్రంలో చోరీ

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంగన్వాడి. టీచర్. యం. మంగమ్మ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో చోరీ జరిగింది. అంగన్వాడీ టీచర్ మంగమ్మ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మండ్రాజుపల్లి కొత్తూరు లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం తెల్లవారు జామున చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు కేంద్రం తాళాలు పగలగొట్టి చోరబడ్డారు. గురువారం ఉదయం రోజు మాదిరిగానే అంగన్వాడీ టీచర్ మంగమ్మ కేంద్రం ను తెరిచేందుకు రాగా కేంద్రం తలుపు తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దీంతో చోరీకి పాల్పడినట్లు నిర్ధారించుకుని ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తలుపులు తీసి చూడగా అందులో ఉన్న నిత్యవసర సరుకులు బియ్యం 20 కేజీలు, కందిపప్పు 8 కేజీలు, కారం 3 కేజీలు, చింతపండు 4 కేజీలు, పసుపు, గ్యాస్ బండ, వంట సామాగ్రి గిన్నెలు, చిన్నారుల 'ప్లేట్స్, గ్లాసులున బకెట్లు తదితర వస్తువులను చోరీ చేశారు. చోరీకి గురియైన కేంద్రం ను ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి సందర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం టీచర్ మంగమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి పోలీసులు విచారిస్తున్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144

సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జూన్ 9 న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో వుంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు . జూన్ 9వ తేదిన 52 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# విత్తన విక్రయ షాపుల్లో నిల్వ ఉన్న విత్తనాల నిల్వ వివరాలు తెలుగు లో ప్రదర్శించాలి



జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో): విత్తన విక్రయ షాపులు, తమ షాపులో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాలు రైతులకు అర్థం అయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, స్థానిక గాంధీ చౌక్, బర్మా షెల్ రోడ్ లోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిషర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చింది, ఏ పంట సాగు చేస్తున్నది, గత సీజన్ లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది, షాపు వారు ఎం.ఆర్.పి. రేటుపై ఇస్తున్నారా, అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో 240 రకాలు ఉన్నట్లు, ప్రతి రకం ఒకే విత్తనాలని, ఒకే దిగుబడి ఇస్తాయని, పేరును చూసి, అదే రకం విత్తనాలు కావాలని, ఆ రకానికి డిమాండ్ పెంచి, రైతులు ఇబ్బందులు పడొద్దని తెలిపారు. భూమి పరిస్థితి, యాజమాన్య పద్ధతులను బట్టి, దిగుబడి ఉంటుందని, విత్తన రకాన్ని బట్టి కాదని, అన్నిటికీ సమాన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు తమ భూముల్లో ఒకటికి మించి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయాలని కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో



క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హోలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆర్గానిక్ ఫ్రామింగు సందర్శించిన జాతీయ నేత చెన్నయ్య





ఖమ్మం జూన్ 6 , సూర్య న్యూస్

మెదక్ జిల్లాలోని శివంపేట మండలం ఉసిరికాయ పల్లి గ్రామంలో దక్షిణ భారతదేశపు మొట్టమొదటి పుడమి పుత్రుడు అవార్డు గ్రహీత పోతురాజుబాలేషఆర్గానిక్ ఫ్రామింగును జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు జి చెన్నయ్య గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా చెన్నై కు బలేషా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి పొడిని పుత్ర అవార్డు గ్రహీత మంచి లక్ష్యంతో ఆర్గానిక్ ఫ్రామింగును ఏర్పాటు చేసి మంచి వాతావరణాన్ని ఆరోగ్యాన్ని కల్పించే విధంగా తోటను నిర్మించి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం. ఉత్పత్తులను అందించడం అభినందనీయమని చెప్పారు.వారితోపాటు మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాసు మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ బైండ్ల శివకుమార్ దండుగుల శ్రీనివాసు పిట్ల జగదీష్ పోతురాజు కృష్ణ వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పేదరిక నిర్మూలనలోహో ప్రపంచాలోనే చైనా ఆదర్శమని ప్రపంచంలోనేహోషలిజం సమానత్వం అమలపరిచి పేదరిక నిర్మూలన చేపట్టిన దేశం చైనా తప్ప మరొకటి లేదని సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులుహమాదినేనిహోరమేష్ అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండలం సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. లంకపల్లి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జ రెండు రోజులు జరగనున్న శిక్షణ తరగతులుహోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ 15 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ భారీగా పెరిగిందని బిజెపి చెప్తోందని వాస్తవంగా ఆర్థిక వ్యవస్థ పెరిగింది కార్పొరేట్ శక్తుల్లో తప్ప ప్రజల్లో కాదన్నారు. దేశవ్యాప్తంగా 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో 80 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని అందుకే రేషన్ బియ్యం ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధాని జీడీపీ రేటు పెరుగుదలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.హోహో జీఎస్టీ పేరుతో ప్రజల జీవితాలతో చెలగాటమాడు తున్నారన్నారు. రుణాలు పెట్టుబడులు కార్పొరేటర్ సంస్థలకు ఇవ్వడం వలన వారి ఆదాయాలు 19 శాతం పెరిగాయని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్నహో కుట్రలు, కుతంత్రాలపైహోప్రశ్నిస్తున్న వారిపై దాడులు కేసులు బనాయించి దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు. నాడు తీసుకొచ్చిన ఉపాధి హామీ, అటవీ హక్కుల చట్టాన్ని సైతంహనిర్వీర్యం చేసేందుకుహో నిధులను కేటాయించకుండా గ్రామీణ పేదలను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రెండు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులకు పలు గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, గుడిమెట్ల బాబు, తడికమల చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, నాగ బాలకృష్ణ, ప్రసాదు, రామకృష్ణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సమావేశాన్ని బహిష్కరించిన సభ్యులు

ఖమ్మం,సూర్య బ్యూరో:జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం పాలకవర్గ సమావేశాన్ని పాలకవర్గ సభ్యులు బహిష్కరించారు. పాలకవర్గ సభ్యులకు తగిన ప్రాధాన్యత గౌరవం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు .ప్రధానంగా మాజీ చైర్మన్ పదవి కోల్పోయాక ప్రస్తుత చైర్మన్ ని చైర్మన్ ఎన్నిక కొరకు కమిటీలో తీర్మానం చేయాలని పలుసార్లు కోరినా చైర్మన్ డైరెక్టర్ల మాట లెక్క చేయకపోవడం తీర్మానం చేయాలని లెటర్ పంపించిన దానిని చింపి చెత్తబుట్టలో వేయడం అగౌరవంగా భావిస్తున్నామన్నారు. సీఈఓ ఎన్నికల కోడ్ ఉన్న కూడా డైరెక్టర్లు ఎవరిని లెక్కచేయకుండా హెచ్ ఆర్ పాలసికి భిన్నంగా ట్రాన్స్ఫర్లు చేయడం పట్ల డైరెక్టర్లు అందరూ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇది సక్రమమైన నిర్ణయం కాదని వెంటనే ట్రాన్స్ఫర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు . 22 ఫ్రాడ్ కేసుల విషయంలోటెస్కాబ్ నుండి నియమించిన ఎంక్వైరీ కమిటీ సక్రమంగా ఎంక్వయిరీ చేయలేదని తప్పు చేసినటువంటి వాళ్ళని వదిలిపెట్టి పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించారని ఆరోపించారు.దీనిపై ఫ్రీ ఎంక్వైరీ చేయాలని, తప్పు చేసినటువంటి ఏ స్థాయి అధికారైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అనేక విషయాలపై పాలకవర్గానికి అధ్యక్ష సీఈఓ మధ్య అగాతం ఏర్పడింది మరల సమావేశాలకు మేమైతే డిమాండ్ చేస్తున్నామో వాటిని తీర్మానాలలో పెడతామని ఎజెండా కాపీలో పెట్టి పంపిస్తే తప్ప భవిష్యత్తు సమావేశాలకు హాజరు కామని తెలియజేశారు.



# రఘురామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ నాయకులు

ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం పార్లమెంటు స్థానానికి అ త్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎం.పి. రామసహాయం రఘురామరెడ్డిని గురువారం ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మల సురేష్, మద్ది కిషోర్ రెడ్డి, రవికుమార్, మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఖమ్మంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి రఘురామరెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు కష్ట పడిన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తాను ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసి న తరువాత సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు



# శీలం రామచంద్రయ్య కు ఘన నివాళి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ



ఖమ్మం, (సూర్య బ్యూరో):డాక్టర్ శీలం పాపారావు తండ్రి శీలం రామచంద్రయ్య బుదవారం తెల్లవారుజామున 4 గంటలకు స్వర్గస్తులయ్యారు. ఆయన మరణ వార్త తెలుసుకొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆద్వర్యంలో వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి భౌతిక గాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు గోల్కొండ అంజయ్య ముదిరాజ్ ప్రతానపు రామనాథం ముదిరాజ్ నార్ల మల్సూర్ ముదిరాజ్ గౌరవ సలహాదారులు యనగందుల దేవయ్య ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గాదె రాంబాబు ముదిరాజ్ జిల్లా యూత్ నాయకులు వెంగంపల్లి సురేష్ ముదిరాజ్ తురక మహేష్ ముదిరాజ్ పిట్టల శ్రీకాంత్ ముదిరాజ్ భాష బోయిన ఉపేంద్ర ముదిరాజ్ భద్రం ముదిరాజ్ నర్ల శేషయ్య ముదిరాజ్ తదితర జిల్లా ముదిరాజు నాయకులు పాల్గొన్నారు

# పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతుల పాట్లు కథనానికి స్పందన..

**- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**
**- రైతుల వద్దకు వెళ్లి సమాచారం తెలుసుకున్న స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు**


పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతుల పాట్లు

- రైతు వేదిక ముందు రైతులు ధర్నా
- విత్తనాల కోసం రైతులు పడిగాపులు
- రైతు వేదికలు చుట్టూ ప్రదక్షిణలు
- ప్రభుత్వ తీరు పట్ల రైతుల ఆగ్రహం

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతుల పాట్లు అనే సూర్య కథనానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల స్పందించారు. సూర్య కథనంపై వెంటనే విచారణ చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు కు ఆదేశాలు ఇవ్వడంతో గురువారం మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు చంద్రుగొండలోని పలువురి రైతుల వద్దకు వెళ్లి జరిగిన ఘటనపై సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ ఏఈఓ ఫీల్డ్ లో ఉండంగా కొంతమంది రైతులు రైతు వేదిక వద్దకు ఉదయం 8 గంటలకే వచ్చి అధికారులు లేరని ఆందోళన చేయడం జరిగిందన్నారు. అధికారులు గ్రామాల్లో ఫీల్డ్ పై తిరుగుతూ రైతులకు అవగాహన కల్పిస్తూ వారి పనుల్లో నిమగ్నం అవ్వగా అది తెలియని రైతులు అధికారులు రాలేదని నిరసన చేపట్టడం జరిగిందన్నారు. అప్పటికే గోడౌన్ లో నిల్వ ఉన్న పచ్చిరొట్ట విత్తనాలు తేమశాతం లేకపోవడంతో అధికారులు ఆ విత్తనాలను రిటర్న్ పంపించడం జరిగిందన్నారు. అందువల్లనే రైతులకు ఆ విత్తనాలను పంపిణీ చేయలేదన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు సరిపడా విత్తనాలు నేడు దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో ల్యాబ్ పరీక్షలు అయిపోయిన వెంటనే రైతులందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న పలు విత్తన షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను, విత్తన అనుమతులను, ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వ ఆమోదించిన విత్తనాలనే విక్రయించాలని. అలా కాదని నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు షాపు లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం, ఏవో జి వినయ్, ఏఈఓ లు విజయ్, సాయిబాను, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన మైనార్టీ నాయకులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
మండలంలోని మైనార్టీ నాయకులు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే స్వగృహంలోని కార్యాలయంలో పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ అభివృద్ధి, మండలంలోని మైనార్టీల సమస్యల గురించి చర్చించారు. జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో పంచాయతీ వ్యాప్తంగా అధిక మెజార్టీ అందజేశామని, ఏ ఎన్నికలు వచ్చినా మైనార్టీలు అందరూ కాంగ్రెస్ పక్షాన ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రామ సహాయ రఘురామిరెడ్డి విజయానికి పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారని, మైనార్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గఫార్, షేక్ దస్తగిరి, హతాన్ ఖాదర్ మండల నాయకులు ఖాన్ షేక్ హబీబ్, పఠాన్ ఫయాజ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు షేక్ బాజీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా బలరాం నాయక్ జన్మదిన వేడుకలు





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోలిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ దానియల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలైన యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐ ఎస్ టి యు సి కార్యకర్తలు బలరాం నాయక్ జన్మదిన వేడుకలకు హాజరుకాగా కేక్ కట్ చేసి బలరాం నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డానియల్ మాట్లాడుతూ, గతంలో మహబూబాద్ ఎంపీగా పనిచేసిన బలరాం నాయక్ కు ఈ ప్రాంత అభివృద్ధిపై మంచి పట్టు ఉన్నదని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ ఎన్నికల్లో కూడా పార్టీ శ్రేణులు మళ్లీ ఆయనను గెలిపించి అభివృద్ధికి పునాది వేశారని అన్నారు. బలరాం నాయక్ నాయకత్వంలో ఇల్లందు నియోజక వర్గం సస్యశ్యామల అవుతుందన్నారు. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి మాట్లాడుతూ బలరాం నాయక్ నూరేళ్లు జీవించాలని ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయత్ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి. ఇబ్రహీం, పట్టణ కార్యదర్శి ఎండి జాఫర్, సీనియర్ నాయకులు రామిశెట్టి జగన్నాథం, ఎల్.కృష్ణ, సదానందం, గుడివాడ వీర భద్రం, మహిళ నాయకులు లక్ష్మి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, కార్యదర్శి మేదరి నిర్మల, కమల తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

**-బాధిత కుటుంబాలను పరామర్శించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**





పినపాక/కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)- పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని తాటిగూడెం, పద్మాపురం, చొప్పాలా, గొల్లగూడెం, కొత్తగూడెం గ్రామా పంచాయితీలలో బుధవారం ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లులను పైకప్పులను కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పరిశీలించారు. అదేవిధంగా కొత్తగూడెం గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన ఇర్ప రామారావు, మంకిడి బాబు, మంకిడి నారాయణ అనే రైతులకు చెందిన మూడు దుక్కిటి ఎడ్లను సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కోర్స బుచ్చయ్య, ఏళ్ళబోయిన బుచ్చయ్య, ఏళ్లబోయిన సత్యం, తొలెం అప్పారావు, పడిగా సమ్మయ్య, ఘందార్ల రామనాధం, కృష్ణ, దొంతు మల్లయ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వర్రావు చిరస్మరణీయుడు

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా**
**- ఘనంగా సిఆర్ 110వ జయంతి**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్రావు 110వ జయంతిని గురువారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంచిన మహానీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అనిచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళు ౨ ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. రోజురోజుకు పెరుగుతున్న అంతరాలు, మనోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాటి నేతలను ఆదర్శంగా తీసుకొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసుఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, నాయకులు బత్తుల సురేష్, జహీర్, గుత్తుల శ్రీను, ఇర్ఫాన్, యాకూబ్, పున్నంసింగ్, సోమయ్య, లక్ష్మి, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**-ఈనెల 12న గిరిజన సంక్షేమ హాస్టల్స్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు గురుకులాలు ప్రారంభయ**
**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )-గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆశ్రమ పాఠశాలలకు ఇచ్చిన ఎండాకాలం సెలవులు పూర్తికావడంతో కాలేజిలు వసతి గృహాలు జూన్ 12వ తేదీన రీఓపెనింగ్ కానున్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.గురువారం భద్రాచలం పట్టణం లోని కూనవరం రోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిల కొరకు సమకూర్చిన వసతి సౌకర్యాలను ఆయన తిలకించారు.కళాశాల పాఠశాలల్లోని డార్మెటరీ, తరగతి గదులు, టాయిలెట్స్, వాష్ రూమ్, విద్యార్థినిలకు సంబంధించిన తరగతి గదులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉండాలని, ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు కొన్ని రూములలో లేనందున ఆశ్రమ పాఠశాలకు 25 ఫ్యాన్లు, 25 ట్యూబ్ లైట్లు, డిగ్రీ కళాశాలకు 20 ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లు వెంటనే సరఫరా చేసి 10తేది లోపు లేని రూములలో అమర్చాలని, అలాగే డబల్ కాట్ మంచాలు కటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, ఇంకా 80 మంచాలు తెప్పించి విద్యార్థినిలు అందరికీ సమకూర్చాలని అన్నారు. కళాశాల పాఠశాలలో అక్కడక్కడ పగుళ్లు తేలి ఉన్నాయని ప్యాచ్ వర్క్ చేయించాలని, చీమలు రాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే తలుపులకు, కిటికీలకు పెయింటింగ్ వేయించి, ప్రతి రూముకు ఆల్ఫాబెట్ల ప్రకారము నంబర్స్ వేయించాలని అన్నారు. పనికిరాని వస్తువులు అన్ని డిస్పోజల్ చేయాలని, వెంటి లెటర్స్ కు కొన్నిచోట్ల మేస్ లేదని రేపటి వరకు వేయించాలని, తరగతి గదులు, గోడలు వాష్ రూమ్, టాయిలెట్లకు యాసిడ్ ఫినాయిల్ తో ప్రతిరోజు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాఠశాల, కళాశాల ఆవరణ చుట్టు నీరు నిలువ లేకుండా చూడాలని ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఖాళీగా ఉన్న ప్రదేశాలలో విద్యార్థినిలకు ఉపయోగపడే మొక్కలను నాటించి వాటి సంరక్షణ బాధ్యత సంబంధిత హెచ్ఎం వార్డెన్ తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో దోమలు, విషపూరితమైన క్రిమి కీటకాలు ప్రభలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యార్థుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అనారోగ్యానికి విద్యార్థులు గురవుతే సంబంధిత హాస్టల్ వార్డెన్ హెచ్ ఎం లపై చర్యలు తప్పవన్నారు. కళాశాల పాఠశాలల్లో గాలి వెలుతురు సక్రమంగా వచ్చేలా ఏర్పాటులు చేయాలని, విద్యార్థినిలు బట్టలు ఉతుక్కోవడానికి భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి మంచినీటి ట్యాంకుల దగ్గర బేస్ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల పాఠశాల ఆవరణ పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉందని, ప్రతిరోజు పరిసరాలు శుభ్రం చేయించాలన్నారు. విద్యార్థినిలు పాఠశాలలకు వచ్చేనాటికి ఇంటిని మరిపించేలా సౌకర్యాలు కల్పించామని సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు పాఠశాలల్లో విద్యార్థినుల కొరకు సమకూర్చిన వస్తువులు పాడు కాకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిగ్రీ, ఇంటర్ కళాశాలల వార్డెన్లు పార్వతి, లక్ష్మి పాఠశాల హెచ్ఎం సుభద్ర, రమణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి..

**-బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ సూచించారు. మండల పరిధిలోని అబ్బుగూడెం, పెంట్లం, అన్నపురెడ్డిపల్లి, నర్సాపురం పంచాయతీ గ్రామాల్లో గురువారం ఎంఈఓ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు ఎంతో ముఖ్యమని, అక్షరాస్యత 100 శాతం సాధించాలంటే బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**- అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ మండల వ్యాప్తంగా రైతులకు కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం అన్నారు. గురువారం సూర్య పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆమె మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం రైతులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశ్వారావుపేట డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో పచ్చిరొట్ట విత్తనాల కోసం 3,000 క్వింటాలు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు 1250 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. చంద్రుగొండ మండలంలో 500 క్వింటాలు పచ్చిరొట్ట విత్తనాలు ఆర్డర్ పెట్టడం జరిగిందని, వీటిలో ఇప్పటివరకు 244 క్వింటాలు రావడం జరిగిందన్నారు. ఇటీవల వచ్చిన కొన్ని బస్తాల్లో తేమశాతం తగ్గటంతో వాటిని రిటర్న్ చేయడం జరిగిందని. అందుకనే విత్తనాల పంపిణీ ఆలస్యం జరిగిందన్నారు. గానుగపాడులో 410 బస్తాలు దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. భూసార పరీక్షలు విత్తనాలు తేమశాతం కోసం ల్యాబ్ కు పంపించడం జరిగిందని. ఆ రిపోర్ట్ వచ్చిన వెంటనే విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తామన్నారు. రైతులకు అవసరానికి తగ్గ విత్తనాలను ఆర్డర్ పెట్టడం జరిగిందని. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఏవో జి వినయ్, ఏఈఓ లు విజయ్, సాయిబాను, శ్రీనివాసు, గానుగపాడు సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, మండల రైతులు పాల్గొన్నారు.




# అద్దెకు ఉన్న ఇంట్లోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తి

**-అరెస్ట్ చేసిన పోలీసులు**

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్న్యూస్) -అద్దెకు ఉన్న ఇంట్లోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని కొత్తగూడెం 2టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసారు. సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ... 2023 ఫిబ్రవరి నెలలో స్థానిక ఎస్సిబి నగర్లో నివాసముండే మనోహర్ బాబు అనే వ్యక్తి తన ఇద్దరు పిల్లలు ఒకరు అమెరికాలో ఇంకొక్కరు బెంగళూరులో ఉండడంతో వృద్ధ దంపతులు ఇంటి వద్దనే ఉన్నారు. వారి ఇంటి పై భాగంలోని పోర్షన్లో మహావీర్ అనే వ్యక్తి కుటుంబంతో గత నాలుగు సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్నారు. వృద్ధ దంపతులతో స్నేహంగా..సన్నిహితంగా ఉంటూ వారి ఇంటికి వేసే రెండవ తాళం యొక్క తాళపు చెవిని దొంగిలించి అదనుచూశాడు. వారు ప్రతి రోజు గుడికి పూజకు వెళ్తారని భావించి రాత్రి పూట వారు గుడి కి వెళ్ళిన సమయంలో వారికి అనుమానం రాకుండా సదరు మహావీర్ ఆ ఇంటి యొక్క తాళం తీసి వారి ఇంటిలోని బీరువాలో ఉన్న సుమారుగా 117 గ్రాముల బంగారు ఆభరణాలైన నక్లెస్, చైను, నాలుగు గాజులు దొంగిలించి వాటిని తన ఇంట్లో దాచిపెట్టుకున్నాడు.మనోహర్ బాబు అత్యవసరంగా పని నిమిత్తం తన భార్యతో అమెరికా వెళుతూ వారి ఇంట్లోని నగలు లేకపోవడంతో దొంగతనం జరిగిందని భావించి హడావిడిలో వాళ్ళు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోవడం జరిగింది.వాళ్లు అమెరికా వెళ్లిపోయిన తర్వాత వాళ్ళ మిత్రుడుకి ఫోన్ చేసి పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వమని చెప్పగా వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా సదరు మనోహర్ బాబు అమెరికా నుంచి రాగా వారి నుంచి పూర్తి సమాచారం తెలుసుకొని దర్యాప్తు ముమ్మరం చేసారు. వారి ఇంటి పైన ఉంటున్న మహావీర్ అనే వ్యక్తి ఆ ఇంటిలో దొంగతనం చేశారని అట్టివస్తులను అమ్మడానికి వెళుతున్న క్రమంలో పోలీసులు చాకచక్యంగా గోధుమ వాగు బ్రిడ్జి వద్ద పట్టుకున్నారు. అతన్ని విచారించగా దొంగతనం చేసింది తానే అని ఒప్పుకోగా అతని వద్ద నుంచి బంగారు ఆభరణాలను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జైలుకు పంపించడం జరిగింది.ఈ సొమ్ము విలువ రూ 7లక్షల 60వేలు ఉంటుందని సిఐ రమేష్ వివరాలను వెల్లడించారు.



# ఈనెల 12న భద్రాచలం ఐటిడిలో స్కార్పియో వాహనం వేలంపాట



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్న స్కార్పియో మహేంద్ర వాహనము వేలం పాట ద్వారా అమ్మడానికి సిద్ధంగా ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.2009 సంవత్సరం మోడల్ కు చెందిన ఏపీ 20 ఏఏ 0369 అనే నెంబరు గల స్కార్పియో మహేంద్ర వాహనం (డీజిల్) సంబంధించినది. ఈనెల జూన్ 13వ తేదీన బహిరంగ వేలంపాట ఉంటుందని ఆసక్తి గలవారు, 21,500/-ధరావత్ సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ప్రాజెక్టు అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి పేరున తీసుకొని, టెండర్ ఫారంనకు జతపరిచి ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట లోపు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి వేలం పాట ప్రారంభించబడుతుందని, టెండర్ ఫారం ఒక్కంటికి రూ.1000/-లు చెల్లించి భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం నుండి పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఈనెల 7 తేదీ నుండి 13వ తేదీ ఒంటిగంట వరకు పొందాలని, సదరు వాహనములు తనికిని పని దినములలో ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో చూసుకోగలరని, పై కార్యాలయం నుండి మిగతా వివరములు, నిబంధనల గురించి తెలుసుకొనుటకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 630 2748692, 965 2695324 లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

# అమ్మ కోసం ప్రసవానంతర సేవలను సద్వినియోగం చేసుకోండి

**– మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన అమ్మ కోసం ప్రసవానంతర సేవలను ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా అన్నారు. గురువారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలింతలు, కోసం ప్రత్యేకంగా అమ్మ కోసం ప్రసవానంతర సేవలు కార్యక్రమాన్ని ప్రవేశ



పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ అయిన ప్రాంతాల్లో విపరీతమైన నొప్పి, జ్వరం, రావడం. ఒక కాల్ పిక్క తీవ్రమైన నొప్పి వాపు, పొత్తికడుపులో నొప్పి, గర్భసంచి యోని నుంచి కిందకు జారటం, ఒంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రతి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే అమ్మ కోసం ప్రసవానంతర సేవల్లో చూయించుకొని ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఐటిడిఏహాస్టల్స్ , స్కూల్స్ కు సరుకులు సరఫరా చేయుటకు టెండర్ల ఆహ్వానం



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–2024–25 విద్యా సంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల స్కూల్స్, హాస్టల్స్ కు అవసరమైన కోడిగుడ్లు, కూరగాయలు, అరటి పండ్లు, స్కిన్లెస్ చికెన్ పాలు (టెట్రా) సరఫరా చేయుటకు ఆసక్తిగల అమ్మకం దారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉప సంచాలకులు (గి.సం) భద్రాచలం పేరున డిడి ద్వారా ఎస్ బిఐ బ్యాంకులో రూ. 2000/–టెండర్ ఫారం ధర, కూరగాయలు రూ. 40వేలు, పండ్లు రూ. 25వేలు, కోడిగుడ్లు రూ. 45వేలు , స్కిన్లెస్ చికెన్ రూ. 40వేలు , పాలు టేట్రా రూ. 40వేలు డిపాజిట్ చెల్లించి ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు టెండర్ ఫారములు ఉపసంచాలకులు (గి.సం.) భద్రాచలం కార్యాలయంలో పొందవచ్చునని, ఎస్సి, ఎస్టి సరఫరాదారులకు ధరావత్ డిపాజిట్లో 40 శాతం రాయితీకలదని ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు టెండర్ ఫారాలు సమర్పించాలని ఆయన అన్నారు. పాన్ కార్డ్ ,టిన్ కార్డ్ నెంబర్లు, సొంత దుకాణం, బ్యాంక్ ఖాతా కలిగి భద్రాద్రి జిల్లాకు చెందిన వారై ఉండాలని, ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్స్ తెరచి ప్రాజెక్ట్ అధికారి భద్రాచలం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ పీవో వెల్లడించారు.

## మానవత్వం పరిమళించిన వేళ

**–గార్లకు చెందిన మతిస్థిమితం లేని యాచకునికి సహకారం.**



భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)– భద్రాచలంలో గత కొంత కాలంగా మతి స్థిమితం లేకయాచిస్తూ జీవిస్తున్న వ్యక్తికి భద్రాచలంకు చెందిన వ్యక్తులు సహకారం అందించారు. ఈ సమయంలో అతనికి స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరింపజేశారు. అనంతరం అతనికి భోజనం పెట్టించి భద్రాచలంలోని సరోజని వృద్ధాశ్రమంలో చేర్చారు. కాగా ఆ వ్యక్తి గురించి పూర్తిస్థాయిలో ఆరా తీయగా మహబూద్ జిల్లా గార్లకు చెందిన శేఖర్ గుర్తించారు. శేఖర్ను గుర్తించి స్నానం చేయించడమే కాకుండా నూతన వస్త్రాలు కొనుగోలు చేసి అతన్ని వృద్ధాశ్రమలో చేర్చడానికి భద్రాచలంలోని చేతన మీ సేవ కేంద్రం నిర్వాహకులు రంజిత్ నాయక్ భూక్య, మందలపల్లి రమేష్,నాగేంద్రబాబు, బీమ్ సింగ్లు సహకారం అందించారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు రఫీకి వారు రూ. 1500 అందజేశారు.

## సెక్రటరీలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**– ఎంపీడీవో రామకృష్ణ**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. గురువారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రెటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా నీరు నిలువ ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రటరీలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ, సెక్రటరీలు పాల్గొన్నారు.

## పిడుగుపడి రెండు ఆవులు మృతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని రామచంద్రపేట గ్రామంలో గురువారం పిడుగు పడి రెండు ఆవుల మృతి చెందిన సంఘటన. బుధవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడటంతో రామచంద్ర పేటకు చెందిన పూనెం సుధాకర్ కు చెందిన రెండు ఆవులు పిడుగుపాటుకి గురై మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆవుల యజమాని పూనెం సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డా కృష్ణయ్య, కర్లపూడి బాబు, నున్న చంద్రరావు, కందుల బిక్షంలను వారి నివాసాల వద్ద పరామర్శించి చికిత్స కి సంబంధించిన ఎటువంటి సహాయాన్ని అయిన తాను చేస్తానని తెలిపారు. ఈ దిశలోనే వైద్యపరంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తనకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్ రావు , బచ్చు సత్యనారాయణ, దొడ్డా భాస్కరరావు, తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ అందుచేత.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల మహిళా సంఘాల ద్వారా కుట్టించబడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ ఏకరూప దుస్తులను మండల ప్రజా పరిషత్ అధికారి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్ ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ విద్యాశాఖ అధికారికి అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని ,విద్యార్థులకు ప్రభుత్వం నుండి రెండు జతలు ఏకరూప దుస్తుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు సునీల్, నాగేశ్వరరావు ,శ్రీలత ,ఎంఈఓ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ బట్టు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ రాజకుమారి

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అధ్యక్షతన, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జరీనా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బడిబాట పిల్లల చదువుకు, ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, శివ కుమారి, శైలజ, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు నాగేశ్వరరావు, మీనా, వాణి, సమైక్య, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి  నుండి  ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట






**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్) – ఈనెల 6వతేదీ నుండి 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ మండలంలోని పీయం శ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభోత్సవ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగామొదటగా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు, అమ్మ ఒడి– ప్రభుత్వ బడి అనే నినాదాలతో తో శాస్త్రి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. శాస్త్రి రోడ్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసి, ప్రభుత్వ బడుల్లో కల్పించే సదుపాయాల




పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల వివరాలను, వాళ్ళు చదువుతున్న పాఠశాలల వివరాలను తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేశామని, నూతన హంగులతో విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతామని కలెక్టర్ తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ముందే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని దానికి తల్లిదండ్రులలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ కేంద్రంలోని పిల్లల తల్లిదండ్రులు కు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా సంక్షేమ అధికారి విజేత, జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్, పాల్వంచ ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంఎన్ఓ, మున్సిపల్ కమీషనర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కలగండిలో జయశంకర్ బడిబాట కార్యక్రమం..భారీ ర్యాలీ



దమ్మపేట. సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యతను నిర్మూలించే దిశలో తలపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని పార్కల గండి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ధర్మా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బడిబాట కార్యక్రమం పిల్లలచే ర్యాలీ నిర్వహించి.. ఎన్ని ఉన్నా చదువు లేకుంటే సున్నా..పనికి ఎందుకు తొందర చదువుకో ముందర...అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన పిల్లల శ్రేయస్సు కోసం, చదువుల కోసం కోట్ల రూపాయలను ఖర్చుచేసి చదువులను కొనసాగిస్తుందన్నారు. ఈ క్రమంలోనే బడి ఈడు పిల్లలందరూ చదువులు పట్ల శ్రద్ధ వహించి బడులలో చేరాలని అన్నారు. ఈ దిశలోనే ఈనెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొరసా సాగర్,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి విజయోత్సవ ర్యాలీ.





కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, జిల్లా అధికార ప్రతీనిది కొనిజేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని గురువారం నిర్వహించారు. మొదటగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటిందని, 2019లో 4 స్థానాలు గెలుచుకున్న పార్టీ ఈ సారి ఎన్నికల్లో మరో నాలుగు స్థానాలతో కలిపి మొత్తం 8 చోట్ల విజయం సాధించిందన్నారు. బీజేపీ పై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ప్రజలు అధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించారన్నారు. కేంద్రంలో మరోసారి మోదీ పరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టే మళ్ళీ బి జె పి కి అవకాశం ఇచ్చారన్నారు. ఈ లోక్సభ ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయంగా ఉండాలని ప్రజలే భావిస్తున్నారనే విషయం అర్థమవుతోందని తెలంగాణలో బీజేపీకి భవిష్యత్తు ఉందని, ప్రజలు కట్టబెట్టిన విజయంతో తమపై బాధ్యత మరింత పెరింగిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జనసేన కార్యకర్తలు, బిజెపి, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**–సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా...**

**–వేతనాలు చెల్లించకుంటే జూన్ 10 నుండి నిరవధిక సమ్మె బాటకు సిద్ధం –సిఐటియు**




భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)– ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పటల్ ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో కొత్త కాంట్రాక్టర్ వచ్చిన దగ్గర నుండి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత ఐదు నెలల నుండి వేతనాలు లేకుండా కార్మికులు ఎలా పనిచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు విడుదల చేయాలని గత ఫిబ్రవరి నెలలో ధర్నా నిర్వహించగా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ద్వారా ఐటిడిఎపిఓ జీతాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నేటికీ అమలు కాలేదని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఐదు నెలల పెండింగ్ వేతనాలు ఇస్తేనే కార్మికులు పనిలోకి వెళ్తారని ఆయన హెచ్చరించారు. అనంతరం హాస్పటల్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు హాస్పిటల్ ఆర్ఎమ్ఓ రాజశేఖర్ తో చర్చలు జరపగా ఈనెల 9 తారీఖు నాటికి పెండింగ్ ఐదు నెలల జీతాలు పై అధికారులతో మాట్లాడి ఎకౌంట్లో వేస్తామని సూపర్డెంట్ ఎం రామకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులు సమ్మె నోటీసు అందించారు. ఈనెల 9న కార్మికుల ఎకౌంట్లో వేతనాలు పడకుంటే పది నుండి సమ్మెలోకి వెళ్తామని కార్మికులు హెచ్చరించారు. వేతనాలు విడుదల చేయకుంటే కార్మికులు నిరవధిక సమ్మెకు ప్రభుత్వం, ఐటీడీఏ పీవో, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సంఘీభావం తెలపగా సిఐటియు సీనియర్ నాయకులు బండారు శరత్ బాబు, వైవి రామారావు, పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, భూపేందర్, ఉబ్బ రమా, కృష్ణ, శ్రీకాంత్, రమాదేవి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని సులానగర్ గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన కరెంటు ట్రాన్స్ఫార్మర్ కు ఎద్దు తగిలి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఎద్దు యజమాని కథనం ప్రకారం సులానగర్ గ్రామానికి చెందిన అజ్మీర. రాఘు రైతు ఎద్దు కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కు ప్రమాదవశత్తు షాక్ తగిలి మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం సులానగర్ లోని ఒక వ్యవసాయ క్షేత్రం లో ఎద్దు మేత మేస్తుండగా అతి తక్కువ ఎత్తు లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు 3 ఫేస్ కరెంట్ తగలడం తో అక్కడికి అక్కడే మృతి చెందిందన్నారు. దానిమీదే ఆధారపడి వ్యవసాయం చేస్తుండడం తో కంటతడి పెట్టుకొని భోరున రైతు విలపించాడు. ప్రమాధకరంగా ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ కారణంగానే మృతి చెందిందని వాపోయారు.

